క్లుప్తంగా

వలంటీర్ల పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

గిద్దలూరు రూరల్: నగర పంచాయతీ పరిధిలోని గణేష్‌నగర్, బందెలదొడ్డిబజారు, క్లబ్ రోడ్డు, నంద్యాలరోడ్డు, నల్లబండబజారు, రాచర్ల రోడ్డు వీధుల్లో వలంటీర్ల పోస్టులకు బుధవారం నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కమిషనర్ వై.రామక్రిష్ణయ్య తెలిపారు. ఈ నెల 18 నుంచి 22 వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరిస్తామన్నారు. 27న దరఖాస్తుల పరిశీలన, 28న మౌఖిక పరీక్ష, 30 న ఎంపికైన వలంటీర్ల వివరాలు తెలియజేయడం, 31న పోస్టుల నియామకం ఉంటుందన్నారు.

బేస్తవారిపేట: మండలంలో ఖాళీగా ఉన్న ఐదు వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ సావిత్రి తెలిపారు. బేస్తవారిపేట సచివాలయం-1 పరిధిలో రెండు బీసీ (జనరల్)(మహిళ), ఖాజీపురం ఓసీ మహిళ, కోనపల్లె ఓసీ జనరల్, పిటికాయగుళ్ల బీసీ మహిళ పోస్టులకు ఈనెల 20వ తేదీ సాయంత్రం లోగా దరఖాస్తులు అందచేయాలని కోరారు. 26న ఇంటర్వ్యూలు, 27న నియామక పత్రాలు అందజేస్తామన్నారు.

నేడు ఉపాధి హామీ పనులపై ప్రజా వేదిక

పొదిలి రూరల్: మండంలోని 17 గ్రామ సచివాలయాల పరిధిలో 2022-2023 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనులపై స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం ఉదయం 10 గంటలకు ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ పి.శ్రీకృష్ణ తెలిపారు. మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, ప్రజలు హాజరుకావాలని ఓ ప్రకటనలో కోరారు.

బిందుసేద్య పరికరాలపై అవగాహన అవసరం



బిందుసేద్య పరికరాలపై అవగాహన కల్పిస్తున్న సంధ్య

కురిచేడు: మండలంలోని కల్లూరు గ్రామంలో రైతులకు బిందుసేద్య పరికరాలపై బుధవారం ఏపీ మైక్రోఇరిగేషన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యానవనశాఖ పొదిలి అధికారి డి.సంధ్య పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం 90 శాతం రాయితీతో చిన్న, సన్నకారు రైతులకు అందిస్తున్న బిందుసేద్య పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఐఏఓ కే వెంకటేశ్వర్లు, కుమార్ కంపెనీ ప్రతినిధి ఎస్.వెంకటేశ్వర్లు, ఆర్‌బీకే కన్వీనర్ ఎస్.బుజ్జి, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు



తర్లుపాడులో విద్యార్థులకు కథలు చెబుతున్న లైబ్రేరియన్ సుబ్బారెడ్డి

తర్లుపాడు: స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు లైబ్రేరియన్ పీవీ సుబ్బారెడ్డి బుధవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీలను ఉపాధ్యాయులు అనింద్రరెడ్డి, ప్రకాష్ పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థులకు పుస్తక పఠనంపై సూచనలిచ్చారు. పుస్తకాలు చదివే వారిలో ఏకాగ్రత, సూపర్ మెమరీ, రీజనింగ్, డెషిషన్ మేకింగ్ సాధారణ వ్యక్తుల కన్నా ఎక్కువని చెప్పారు. చదవటం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉత్సాహపరిచేందుకు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు లైబ్రేరియన్ చెప్పారు. గురువారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుమారు 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

గడ్డివామి దగ్ధం



మంటలను అదుపు చేస్తున్న స్థానికులు

కురిచేడు: స్థానిక ఎస్సీకాలనీకి చెందిన ఎనుముల లక్ష్మయ్య వరిగడ్డి వామి బుధవారం దగ్ధమై సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లింది. పిల్లలు దీపావళి టపాసులు కాల్చడంతో వాటి రవ్వలు గడ్డివామిపై పడి మంటలు ఎగిసిపడ్డాయి. చుట్టుపక్కల వారు గమనించి వెంటనే మంటలను అదుపు చేశారు. వామి పాక్షికంగా కాలిపోయినా వామిలోని గడ్డి వాసన వస్తూ పశువులు తినేందుకు అవకాశం లేకుండా పోయిందని, ఈ ఏడాది గడ్డి కొనుగోలు చేయాలన్నా ఎక్కడా లభించటం లేదని లక్ష్మయ్య వాపోయాడు. పశువుల కోసం అప్పుచేసి మరీ తెచ్చిపెట్టుకున్న గడ్డివామి అగ్నికి ఆహుతి కావడంతో ఆవేదన వ్యక్తం చేశాడు.



మార్కాపురంలో అన్నపూర్ణదేవిగా వాసవీమాత



నాగెళ్లముడుపులో బాలత్రిపుర సుందరిగా పర్వతవర్ధినిదేవి



కంభంలో లలితాదేవి అలంకరణలో వాసవీమాత



గొడ్రాలికొండ ఆలయంలో ధాన్యలక్ష్మీ అలంకారంలో రాజ్యలక్ష్మి



దొనకొండలో ధనలక్ష్మిగా దర్శనమిస్తున్న ఈశ్వరీదేవి



సోమవారిపేటలో మహాలక్ష్మీ దేవిగా చౌడేశ్వరీదేవి



బేస్తవారిపేటలో అన్నపూర్ణా దేవిగా వాసవీమాత



పెదారికట్ల మహాలక్షమ్మ ఆలయంలో..



కురిచేడులో గజలక్ష్మిగా జ్ఞానప్రసూనాంబ


వైభవంగా నవరాత్రి ఉత్సవాలు



గిద్దలూరులో మీనాక్షీదేవి అలంకారంలో వాసవీమాత



గొట్లగట్టు రామాలయంలో లలితాదేవి అలంకారం



మార్కాపురంలో కూష్మాండ దుర్గగా జగదాంబదేవి



కురిచేడులో రాజరాజేశ్వరిగా వాసవీమాత

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు, పెదారికట్ల, కొనకనమిట్ల, రేగడపల్లి గ్రామాల్లో అమ్మవారి ఉత్సవాలు వేడుకగా నిర్వహించారు. గొట్లగట్టు రామాలయం, పెదారికట్ల మహాలక్ష్మమ్మ ఆలయం, శివాలయం, కొనకనమిట్ల రామదూతక్షేత్రం, రేగడపల్లి వెంకటేశ్వరస్వామిఆలయాల్లోఅమ్మవారి విగ్రహాలకు విశేష పూజలు నిర్వహించారు. అన్నపూర్ణాదేవి, మహాలక్ష్మి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

ధాన్యలక్ష్మి అలంకరణలో రాజ్యలక్ష్మి

పెద్దారవీడు: విజయదశమి శరన్నవరాత్రి వేడుకల సందర్భంగా మండలంలో రాజంపల్లెలో వెలసిన గొడ్రాలి కొండ తిరుమలనాథస్వామి ఆలయంలో రాజ్యలక్ష్మి అమ్మవారు ధాన్యలక్ష్మి అలంకరణలో భక్తులకు బుధవారం దర్శనమిచ్చారు. అర్చకులు భవానిప్రసాద్ ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతం, అభిషేకాలు, కుంకుమ పూజలు, కలశం పూజలు నిర్వహించారు. ఉభయదాతలు శ్రీ గోకుల కృష్ణ యాదవ అన్న సత్రం సభ్యులు వ్యవహరించారు.

గాయత్రీ దేవీ అలంకారంలో అమ్మవారు

పెద్దదోర్నాల: దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో వాసవీ మాత అమ్మవారు గాయత్రీ దేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుడు బెదరె రాంప్రసాద్‌శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, సహస్ర నామార్చనలు నిర్వహించారు. లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో అమ్మవారికి లక్ష కుంకుమార్చనను ఆలయ ప్రధాన అర్చకుడు కొండవీటి సుదర్శనాచార్యులు నిర్వహించారు.

ధనలక్ష్మిగా దర్శనమిచ్చిన ఈశ్వరీదేవి

దొనకొండ: దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా స్థానిక ఆనంద ఆశ్రమంలో బుధవారం ధనలక్ష్మిగా ఈశ్వరీదేవి దర్శనమిచ్చారు. గురువారం శాకాంబరీ పార్వతీదేవిగాదర్శనమిస్తారనిబైరవానందస్వామితెలిపారు.

అన్నపూర్ణాదేవి నమోస్తుతే..

బేస్తవారిపేట: స్థానిక వాసవీకన్యకా పరమేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారిని బుధవారం అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. మండలంలోని గొట్లమిండ్ల సమీపంలోని కోట సత్యమాంబదేవిని గజలక్ష్మీదేవిగా, సోమవారిపేటలోని చౌడేశ్వరీదేవిని మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

గిద్దలూరు రూరల్: దసరశరన్నవరాత్రుల్లో భాగంగా పట్టణంలోని వాసవీ కన్యాకా పరమేశ్వరి అమ్మవారిశాలలో అమ్మవారు బుధవారం భక్తులకు మీనాక్షీ అమ్మవారి అలంకరణలో దర్శనమిచ్చారు. అద్దాల మండపంలోని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన ఊయల్లో ఉంచి పూజలు చేశారు. మహిళలు పెద్ద ఎత్తున గంగాజలాలతో కలశాలను ధరించి ఊరేగింపుగా అమ్మవారిని దర్శించుకున్నారు. వీరన్న బావి సమీపంలోని కాళికాంబ ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. నల్లబండ బజారులోని దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకరణలో అలంకరించారు. నరవ రోడ్డులోని కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశినాయన కుంటలో ఉన్న గాయత్రిమాత ఆలయంలో గాయత్రిపరివార్‌వారి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

అన్నపూర్ణదేవిగా వాసవీమాత

మార్కాపురం టౌన్: దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా పట్టణంలోని పలు దేవాలయాల్లో అమ్మవార్లు ప్రత్యేక అలంకారములలో బుధవారం భక్తులకు దర్శనమిచ్చారు. వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణదేవిగా, శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో రాజ్యలక్ష్మి అమ్మవారు ధాన్యలక్ష్మిగా, ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారిని గజలక్ష్మిగా, బంగారమ్మ దేవాలయంలో అన్నపూర్ణేశ్వరిదేవిగా, మార్కండేశ్వరస్వామి దేవస్థానంలో జగదాంబదేవీ అమ్మవారిని కూష్మాండదుర్గ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిశాలలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, చెన్నకేశవ స్వామి ఆలయంలో చైర్మన్ పెనుగొండ కేశవరావు, ఈవో శ్రీనివాసరెడ్డి, బంగారమ్మ గుడిలో గుంటక సుబ్బారెడ్డి, శివాలయంలో ఈవో చెన్నకేశవరెడ్డి, చైర్మన్ కేశవరావులతోపాటు కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. జొన్నబొట్ల రాముశర్మ పూజలు నిర్వహించారు.

తర్లుపాడు: మండలంలోని నాగెళ్లముడుపులో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనువంశిక ధర్మకర్తలు శేషఫణి శర్మ, ప్రసాదు శర్మ, అర్చకులు జగదీశ్‌కుమార్ శర్మ, పవన్‌కుమార్ శర్మ, శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలకరించారు. కేతగుడిపి కేదారేశ్వర ఆలయంలో అర్చకులు రాము, రాఘవ శర్మ ఆధ్వర్యంలో పార్వతీ అమ్మవారి మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

రాజరాజేశ్వరిగా వాసవీ అమ్మవారు

కురిచేడు: దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా నాలుగో రోజైన బుధవారం రాజరాజేశ్వరిగా స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. గజలక్ష్మిగా జ్ఞానప్రసూనాంబదేవి దర్శనమిచ్చారు. వాసవీ కన్యకాపరమేశ్వరి, జ్ఞానప్రసూనాంబ, పెద్దమ్మ తల్లి ఆలయాల్లో ఉదయం, సాయంత్రం అమ్మవార్లకు భక్తులు కుంకుమార్చన, అష్టోత్తర శతనామావలి పూజలు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

కంభం: దసరా శరన్నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో బుధవారం అమ్మవారిని లలితాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భరతనాట్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.



జమ్ములమడకలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



గంగవరం ఆరోగ్య సుక్షర శిబిరంలో కేస్ షీట్ అందజేస్తున్న కన్వీనర్, అధికారులు



నాగంపల్లిలో ఆరోగ్య సురక్ష కిట్లు అందజేస్తున్న సర్పంచ్



గంగదేవిపల్లిలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎంపీడీఓ



పదమరనాయుడుపాలెంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ నాగిరెడ్డి

ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనే లక్ష్యం

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



రామచంద్రాపురంలో వృద్ధురాలికి కళ్లజోడు అందిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

ఇంటివద్దకే కార్పొరేట్ వైద్యం

మార్కాపురం టౌన్: ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ.. ఆరోగ్య శ్రీ పథకంలో క్యాన్సర్‌తో సహా సుమారు 3200 రుగ్మతలకు వైద్యం చేస్తున్నారన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకే మార్కాపురం మండలంలోని రాయవరంలో 50 ఎకరాల్లో సుమారు 500 కోట్ల రుపాయలు ఖర్చు చేసి మెడికల్ కాలేజిని నిర్మిస్తున్నారని, వచ్చే ఏడాది కాలేజీ ప్రారంభమవుతుందన్నారు. మెడికల్ కాలేజీ పూర్తయితే పశ్చిమ ప్రాంత ప్రజలు మెరుగైన వైద్యం కోసం ఒంగోలు, విజయవాడ, గుంటూరు తదితర దూరప్రాంతాలకు వెళ్లాల్సిన పనిలేదని చెప్పారు. ఇప్పటి వరకు వైద్యులెవరూ ఇంటివద్దకు వచ్చి కుటుంబ సభ్యుల ఆరోగ్య క్షేమాలు తెలుసుకుని వైద్యసేవలు అందించిన దాఖలాలు లేవని, దేశంలోనే మొదటి సారిగా డాక్టర్ల సేవలను ఇంటి వద్దకు తెచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. వైద్య శిబిరాలను ప్రజలు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహారాల స్టాళ్లను పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్, కౌన్సిలర్లు డాక్టర్ కనకదుర్గ, దొడ్డ భాగ్యలక్ష్మి, కొత్త కృష్ణ, అమిరుల్లాఖాన్, షెక్షావలి, గుంటక చెన్నారెడ్డి, ఉత్తమ కుమార్, ఆసిఫ్‌ఖాన్, కమిషనర్ గిరికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రసూల్, వైద్యారోగ్య సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో..

మార్కాపురం రూరల్: మార్కాపురం మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ.. పేదలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తోట చందన, ఈఓఆర్డీ రామ్మోహన్‌రెడ్డి, తిప్పాయపాలెం మెడికల్ ఆఫీసర్ హిమబిందు, కొండేపల్లి ఎంపీటీసీ కుందురు మల్లారెడ్డి, సర్పంచ్ లక్ష్మయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యుడు గాయం నాగేంద్రరెడ్డి, సోషల్ మీడియా ప్రతినిధులు కొలగట్ల శివారెడ్డి, ఎల్.శేఖర్, సచివాలయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పుల్లలచెరువు: ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి అన్నారు. పుల్లలచెరువు మండలంలోని గంగవరం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరంలో పాల్గొన్న దాదాపు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు డాక్టర్ రవినాయక్ తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వాగ్యానాయక్, మండల ఉపాధ్యక్షుడు రవణారెడ్డి, తహశీల్దార్ దాసు, ఎంపీడీవో మరియదాసు, ఈవోఆర్డీ శరత్‌బాబు, ఎంఎల్ఓ వాసు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని నాగంపల్లి గ్రామ సచివాలయం వద్ద వైద్యశిబిరాన్ని సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు, నాగంపల్లి సర్పంచ్ తాతిరెడ్డి చినవెంకటరెడ్డి ప్రారంభించారు. ఎన్నడూ లేని విధంగా గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ వైద్యులు బాలయ్య, నరేంద్ర కుమార్, పృథ్వీరాజ్, సురేఖ, గైనకాలిజిస్టులు వైద్య సేవలు అందించారు. ఎంపీడీఓ అద్దంకి శ్రీనివాసమూర్తి, తహసీల్దార్ షాజిదా, ఎంపీటీసీ కోండ్రు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ తాతిరెడ్డి పెదవెంకటరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

కొత్తకోటలో జగనన్న ఆరోగ్య సురక్ష

గిద్దలూరు రూరల్: మండలంలోని కొత్తకోటలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఈఓఆర్డీ చెన్నారావు ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటా సర్వే చేశారు. అర్హులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు మానస, దివ్య, పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య సూపర్‌వైజర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

కురిచేడు: ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తోందని జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి తెలిపారు. మండలంలోని పడమరనాయుడుపాలెం గ్రామంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు స్పెషలిస్టు డాక్టర్లతో వైద్యసేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం గొప్పవిషయమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బీ శంకరరావు, తహసీల్దార్ ఎం.జ్వాలా నరసింహం, వైద్యాధికారి సుధారాణి, సర్పంచ్ బి.మహేష్, వైస్ ఎంపీపీ షేక్ కాశింబీ, ఏఎంసీ వైస్ చైర్మన్ కండె గంగయ్య, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.



మార్కాపురంలో పోషకాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

గంగదేవిపల్లిలో...

దొనకొండ: మండలంలోని గంగదేవిపల్లి గ్రామంలో బుధవారం అధికారులు, ప్రజాప్రతినిధులు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ వారు తయారు చేసిన పోషకాహారాన్ని అధికారులు పరిశీలించారు. మాజీ సర్పంచ్ కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎగ్గోని కుమారి, మాజీ సర్పంచ్ కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు షుక్కూరు, మన్నె శ్రీనివాసులు, వెర్రి ఆంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జమ్ములమడకలో...

ముండ్లమూరు: మండలంలోని జమ్ములమడక గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నయీంఅహ్మద్, సర్పంచ్ వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు ప్రవీణ్, జ్యోతి, ప్రియాంక, ఫిరోజ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

అందరివాడు జగనన్న



సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

- అడగకుండానే వరాలు.. పార్టీలకతీతంగా పథకాలు
- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

కొనకనమిట్ల: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతి ఇంటికీ అడగకుండానే సంక్షేమ పథకాల రూపంలో వరాలిస్తోందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని గొట్లగట్టు గ్రామ సచివాలయ పరిధిలోని వెలుగొండ్రాయునిపల్లి, ఎస్సీ కాలనీ, గొట్లగట్టు హరిజన కాలనీల్లో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, ఉప సర్పంచ్ గాడి కోనేటిరెడ్డి, స్థానిక ఎంపీటీసీ ఉడుముల రామనారాయణరెడి, గ్రామపార్ కన్వీర్ కోటపాటి వెంకటకొండయ్యతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ.. మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ కావాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న రావాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చారని చెప్పారు. వైఎస్సార్ సీపీది చేతల ప్రభుత్వమన్నారు. పేదల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం నిత్యం కృషి చేస్తోందని వివరించారు. తొలుత ఎమ్మెల్యే, పార్టీ నాయకులు, అధికారులకు స్థానిక నేతలు ఉడుముల కాశిరెడ్డి, గోనుగుంట్ల శ్రీనివాసులు, పి.నారాయణరెడ్డి, విజయ్, పసల చెన్నకేశవులు, కోనేటిరెడ్డి, ప్రసాదు, ఎ.ఏడుకొండలు, ఎన్ వెంకటేశ్వర్లు, మహిళలు ఘనస్వాగం పలికారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, ఏపీఎం గోపాలకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్‌లు కామసాని వెంకటేశ్వర రెడ్డి, ఉడుముల కాశిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, ఏలూరి సంజీవ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు జి.శ్రీనివాసులు, యు.పెదవెంకటయ్య, మాజీ సర్పంచ్‌లు భత్తుల మాల కొండయ్య, ఎన్ బాలగరవయ్య, పి.వెంకటేశ్వర్లు, టి.పెదవెంకటరెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఉబ్బరపు చినకాశయ్య, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సమావేశం

యర్రగొండపాలెం: స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వై.వి.నాగేశ్వరప్రసాద్ తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్ అధ్యక్షత వహిస్తారని, అన్ని శాఖలకు చెందిన అధికారులు తగిన సమాచారంతో హాజరు కావాలని ఆయన ఆదేశించారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సమావేశానికి హాజరై మండలంలోని సమస్యలపై చర్చించాలని కోరారు.

నేడు గొట్లగట్టులో గడపగడపకు మన ప్రభుత్వం

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టులో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉదయం, సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే వివరిస్తారని, సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు. గొట్లగట్టులో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్బీకేలను గురువారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ప్రారంభిస్తున్నట్లు ఎంపీటీసీ ఉడుముల రామనారాయణరెడ్డి, ఉప సర్పంచ్ గాడి కోనేటిరెడ్డి తెలిపారు.

కాపు బలిజలకు శ్మశాన స్థలం కేటాయించాలి



కృష్ణమోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న కాపు సంఘ నాయకులు

మార్కాపురం: మార్కాపురం పట్టణంలో కాపు బలిజలకు శ్మశాన స్థలం కేటాయించాలని ఆ సంఘ నాయకులు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు, మాజీ వైస్ ఎంపీపీ కుందురు కృష్ణమోహన్‌రెడ్డిని కోరారు. బుధవారం పట్టణ శివారులోని నాగులవరం రోడ్డులో ఉన్న కాపు బలిజ సత్రంలో నిర్వహించిన సమావేశంలో కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాపు సంఘ నాయకులు మస్తాన్, రజారమేష్, పీవీ కృష్ణారావు, శివ తదితరులు మాట్లాడుతూ.. పట్టణంలోని 10వ వార్డులో సుమారు 25 వేల మంది నివసిస్తున్నారని, శ్మశానవాటిక లేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. నాగులవరం రోడ్డులో ఒక ఎకరా స్థలం మంజూరు చేయించాలని కోరగా తన సోదరుడు ఎమ్మెల్యే కేపీ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయనను కాపు సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, సతీష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.